చెప్పిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదే

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం జగనన్నదేనని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం సంబటూరులో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి? కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా ఆ సచివాలయం పరిధిలో అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, ఆసరా, చేయూత తదితర పథకాల ద్వారా లబ్ధి చేకూరిన రూ.20.54 కోట్ల వివరాల తెలిపే బోర్డును అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన ఘనత జగనన్నదేనన్నారు. చంద్రబాబు వేల హామీలిచ్చి ఒక్కటి నెరవేర్చలేదన్నారు. తన పాలన ద్వారా లబ్ధి చేకూరితేనే ఓటు వేయమని జగనన్న కోరుతున్నాడని వివరించారు. ఒక్క సంబటూరు సచివాలయం పరిధిలోనే 20.54 కోట్లు ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా చేరిందన్నారు. 2012లో ఎంపీ నిధుల ద్వారా తాను సంబటూరు గ్రామానికి పైప్ లైన్ వేశానని, ఆ నీరే మీరు ఇప్పటికి తాగుతున్నారని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చాక చెన్నంపల్లెలో రూ.60 లక్షలతో సీసీ రోడ్లు వేశామన్నారు. ప్రధాన రహదారి నుంచి చెన్నంపల్లెకు లింక్ రోడ్డు వేశామన్నారు. పెద్ద వంక పై రూ.7లక్షలతో కల్వర్ట్ నిర్మించామన్నారు. కోటి రుపాయల వ్యయంతో సచివాలయం, ఆర్‌బీకే, విలేజ్ క్లినిక్, వాటర్ ప్లాంట్ నిర్మించామన్నారు. మొలకవారిపల్లెలో రూ.13 లక్షలతో సీసీ రోడ్లు వేశామన్నారు. సంబటూరు-విభరాపురం, ఖాజీపేట రోడ్డు రూ. 3.28 కోట్లతో రోడ్డు పనులు జరుగుతున్నాయని, సంబటూరు, మొలకవారిపల్లెలో ఇంకా సీసీ రోడ్లు, డ్రైన్స్ వేయాల్సి ఉన్నాయన్నారు. హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, మార్కె ట్ యార్డు చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎంపీపీ భారతి, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాదిక్, కోఆప్షన్ సభ్యుడు ఇర్ఫాన్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా సంక్షేమ పథకాలు

పులివెందుల టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసి ప్రజలకు మరింత చేరువయ్యాడని, అందుకే మళ్లీ జగనే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక అంకాలమ్మపేట సచివాలయం వద్ద మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సంక్షేమ పథకాల శిలపలకాన్ని వైఎస్ మనోహర్‌రెడ్డితో పాటు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్‌లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డిలు ప్రారంభించారు. అనంతరం గంటమస్తాన్ వీధిలో మా నమ్మకం నువ్వే జగన్ జెండాను ఆవిష్కరించి గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అమలు అవుతున్న తీరును వివరిస్తూ గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి గల వ్యత్యాసాలను, పథకాల అమలును వివరించారు. మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు చంద్రమౌళి, పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్లు కొండ్రావు, కోడి రమణ, కాంతమ్మ, లక్ష్మీప్రసన్న, వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు రసూల్, డేనియల్ బాబు, సిద్దయ్య, సోఫాల వీరా, కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : ప్రతి ఇంటికీ బాధ్యత గల బిడ్డలా ఉంటూ వారి సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా లబ్ధి చేకూరుస్తున్నందనే మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ముఖ్యమంత్రి కావాలని చక్రాయపేట మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మండలంలోని కల్లూరుపల్లెలో ఏపీకి మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాట్లగంటివారిపల్లెలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గఫూర్, పాలఏకిరి సంఘం రాష్ట్ర డైరెక్టర్ సభాపతినాయుడు, సర్పంచ్ నాగరత్నమ్మ, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఎస్.ఉప్పలపాడులో ×ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి¤ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించిమ మాట్లాడారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుద్దేటి హరిత, నాయకులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శవంతంగా నిలుస్తోందని మాజీ జడ్పీటీసీ సభ్యుడు అబ్బిరెడ్డి వీరారెడ్డి తెలిపారు. మండలంలోని లేబాక గ్రామ సచివాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ, గ్రామ వలంటీర్ల వ్యవస్థలను ఏర్పాటు చేసి గ్రామ స్థాయిలోనే ప్రజలకు అవసరమైన అన్ని సేవలను అందుబాటులోకి తీసుకుని రావడం చేసి ఇతర రాష్ట్రాలు సైతం వాటిని అమలు చేయడానికి ముందుకు వస్తున్నాయన్నారు. కేవలం లేబాక సచివాలయ పరిధిలోని ప్రజలకు ఈ నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా 13 కోట్ల 68 లక్షల రూపాయలను అందచేశారన్నారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కేఆర్‌ఎం ప్రసాద్, జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, పార్టీ నేతలు ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రామంజనేయరెడ్డి, బాలయల్లారెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : స్థానిక సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీకేదిన్నె జెడ్పీటీసీ పి.నరేన్ రామాంజులరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి అందించని సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించారన్నారు. అనంతరం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే పుస్తకాలను ఆవిష్కరించి, బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన వైఎస్ఆర్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఏపీ మైనార్టీ బోర్డు మెంబర్ హిదాయతుల్లా, మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మండల సమన్వయకర్త గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గజ్జల శ్రీరామిరెడ్డి, ఆలయ చైర్మన్ బీపీ విశ్వనాథ్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : ఎస్.పాలగిరి సచివాలయంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆంధ్రకు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఏపీపీఎస్సీ బోర్డు సభ్యుడు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డిని అడ్డుకోకపోతే తెలుగు దేశం పార్టీ భూస్థాపితం అవుతుందన్న భయం చంద్రబాబునాయుడుకు పట్టుకుందని అందుకే దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడన్నారు. 2024 ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం నేలతిమ్మాయపల్లెలో పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమ పరిశీలకుడు జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచులు విజయరాముడు, సురేంద్రకుమార్ యాదవ్, ఎంపీటీసీ శివసంధ్య, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ముందంజలో వుందని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. గురువారం నల్లబల్లె గ్రామంలోని సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొని సచివాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : స్థానిక గ్రామ సచివాలయంలో గురువారం నిర్వహించిన మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డిలు పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాల వివరాల బోర్డును వారు ఆవిష్కరించి జెండాను ఎగరవేశారు. వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, పాలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, మండల బూత్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ నాగమల్లారెడ్డి, ఎంపీటీసీ కృష్ణయ్య, నాయకులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి


జమ్మలమడుగులో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



సీకేదిన్నెలో వైఎస్ఆర్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న జెట్పీటీసీ పి.నరేన్ రామాంజులరెడ్డి


పులివెందుల టౌన్ : సంక్షేమ పథకాల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు


చక్రాయపేట : కల్లూరుపల్లెలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న వైఎస్ కొండారెడ్డి


వల్లూరు : జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి

క్లుప్తంగా

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి


పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్

ఎర్రగుంట్ల : మున్సిపల్ పరిధిలోని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్ తెలిపారు. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉండటంతో ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.

రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్‌కు విద్యార్థిని ఎంపిక


జాహ్నవిని అభినందిస్తున్న హెచ్‌ఎం, పీడీ

కమలాపురం : మండల పరిధిలోని పెద్దచెప్పలి జడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న జాహ్నవి రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీఎల్‌ఏ సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం కడప నగరంలో మున్సిపల్ ఉర్దూ హైస్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి చెస్ పోటీలకు ఎంపికై న జాహ్నవి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ తెలిపారు. ఈనెల 11న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందన్నారు.

మినుము పంటలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలి


శనగ పంటను పరిశీలిస్తున్న ఏడీఏ

వీరపునాయునిపల్లె : ప్రస్తుతం సాగులో ఉన్న మినుము పంటలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని కమలాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని అలిదెన, తలపనూరు రైతు భరోసా కేంద్రాల పరిధిలో సాగు చేసిన మినుము పంటను మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌బాబుతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం మినుము పంటలో పొగాకు అద్దె నురుగు, శనగపచ్చ పురుగు ఆశించినట్లు గుర్తించామన్నారు. లద్దెపురుగు నివారణ కొరకు ఎసిపేట్ 1.5 గ్రాములు, క్లోరోపైరిపాస్ 2.5 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రేపు చిత్రలేఖన పోటీలు

కడప ఎడ్యుకేషన్ : బాలబాలికల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ నెల 11వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు కడప నగరంలోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం కన్వీనింగ్ కమిటీ సభ్యులు లక్ష్మీరాజా, రాజశేఖర్ రాహుల్ తెలిపారు. ఈ పోటీలను సర్వశిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి, ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వీర సుదర్శన్‌రెడ్డిలు ప్రారంభిస్తారని తెలిపారు.

పోస్టల్ చెస్ సెలక్షన్స్ ఎంపికలు

కడప వైఎస్ఆర్ సర్కిల్ : కడప నగరంలో ఆంధ్రప్రదేశ్ పోస్టల్ చెస్ సెలక్షన్ ట్రైల్స్ కొనసాగుతున్నాయని, ఇందులో ప్రతిభ కనబరిచిన వారు ఆల్ ఇండియా పోస్టల్ చెస్ టోర్నమెంట్‌కు ఎంపికవుతారని కడప పోస్టల్ సూపరింటెండెంట్ రాజేష్ తెలిపారు. ఇక్కడి పోటీల ద్వారాఎంపికై న వారు డిసెంబరు 6 నుంచి 11వ తేదీ వరకు బీహార్ రాష్ట్రంలో జరిగే ఆల్ ఇండియా పోస్టల్ చెస్ టోర్నమెంట్‌కు అర్హత సాధిస్తారన్నారు. అనీస్ దర్బారి చెస్ అకాడమీలో ఈ పోటీలు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతాయన్నారు.

ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చు


మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ లావణ్య



జమ్మలమడుగులో ర్యాలీ నిర్వహిస్తున్న జడ్జి

కమలాపురం : పేద ప్రజలు, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారు జాతీయ లీగల్ సర్వీసు కమిటీ ద్వారా ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చని కమలాపురం జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ లావణ్య తెలిపారు. గురువారం జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కోర్టు ఆవరణలో ఉచిత న్యాయ సేవల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1987లో పార్లమెంటులో న్యాయ సేవల ప్రాధికార చట్టాన్ని చేసిందన్నారు. అనంతరం 1995 నవంబర్ 9న ఈ చట్టాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. అప్పటి నుంచి ఆర్థిక స్తోమతలేని పేద ప్రజలకు ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేయడంతో పాటు న్యాయ సేవలు పొందే హక్కు ఏర్పడిందన్నారు. ప్రజలు ఈ ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో న్యాయ వాదులు, ప్రజలు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : ధనిక పేద అనే తేడా లేకుండ నిజమైన కక్షిదారులకు న్యాయం జరిగేవిధంగా చూడటమే న్యాయస్థానం ప్రధాన ఉద్దేశ్యమని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బార్గవి తెలిపారు. గురువారం జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా ఆమె కోర్టు సిబ్బంది, న్యాయవాదులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. డిసెంబర్ 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

హుస్సేన్ వల్లి దర్గా మండపానికి భూమి పూజ


దర్గా మండపంకు భూమిపూజ చేస్తున్న సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామంజులరెడ్డి

పెండ్లిమర్రి : మండలంలోని మొయిళ్లకాల్వ గ్రామంలో వెలసిన నారాయణస్వామి హజరత్ హుస్సేన్‌వల్లి దర్గా నూతన మండపంకు గురువారం సీకేదిన్నె జెడ్పీటీసీ పి.నరేన్‌రామాంజులరెడ్డి భూమి పూజ చేశారు. మండపం నిర్మాణంకు నరేన్‌రామాంజులరెడ్డి రూ.లక్ష విలువ చేసే స్టీల్ ఉచితంగా ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. దర్గాకు ఉచితంగా స్టీల్ అందించినందుకు ఆలయ కమిటీ సభ్యులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణారెడ్డి, హుస్సేన్, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

నేడు 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమం

వల్లూరు : మండలంలోని కొప్పోలు గ్రామ సచివాలయం ఆవరణలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ కేఆర్‌ఎం ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, సచివాలయ పరిధిలోని ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ ఎంప్లాయ్‌మెంట్ అధికారి డోనప్ప తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు ప్రముఖ కంపెనీలు హాజరయ్యాయన్నారు. మొదట చిన్న ఉద్యోగమైనా చేరి తర్వాత అంచెలంచెలుగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. 62 మంది అభ్యర్థులు హాజరయ్యారని, వారిలో అర్హత, అనుభవాన్ని బట్టి 21 మందిని ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు, ఉపాధి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 29 నుంచి పీఎస్‌యూ రాష్ట్ర మహాసభలు

కడప ఎడ్యుకేషన్ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ ప్రణాళిక రూపొందించుకోవడం కోసం నెల్లూరు నగరంలో పీఎస్‌యూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ మహాసభలను ఈ నెల 29, 30 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు తెలిపారు.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

వేంపల్లె : ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ గ్రంథాలయ అధికారిణి వనజ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వేంపల్లె శాఖ గ్రంథాలయంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, చదరంగం, సెమినార్లు, పుస్తక ప్రదర్శన, తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని విద్యార్థులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సింహాద్రిపురం : సింహాద్రిపురం, కోవరంగుట్టపల్లెలోని గ్రంథాలయాల్లో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 56వ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారులు శేఖర్, గంగాదేవిలు తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖన, ముగ్గుల పోటీలను నిర్వహిస్తామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి 20వ తేదీ బహుమతులను ప్రధానం చేస్తారన్నారు. పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

రైతులకు ఈ క్రాప్ నమోదు పత్రాల పంపిణీ


లేబాక రైతు భరోసా కేంద్రంలో రైతులకు పత్రాలను అందచేస్తున్న ఏఓ

వల్లూరు : మండలంలో 2023 ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసి ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులందరికీ ఈ క్రాప్ నమోదు ధృవీకరణ పత్రాలను అందచేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి సాయిజ్యోతి తెలిపారు. మండలంలోని లేబాక గ్రామ సచివాలయ పరిధిలో గురువారం ఆమె పర్యటించారు. అనంతరం స్థానిక రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఈ క్రాప్ నమోదు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి ధృవీకరణ పత్రాలను పొందాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ సుబ్బనరసయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు దొరబాబు, రైతులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు భూమి పూజ


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

చెన్నూరు : స్థానిక కొత్త రోడ్డులో రెండో వైపు డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ రామాంజులరెడ్డిలు గురువారం భూమిపూజ చేసి మాట్లాడారు. చెన్నూరు టౌన్ కొత్త రోడ్డు నుంచి వనం వీధి వరకు కొద్దినెలల కిందట రూ.70 లక్షలతో రోడ్డు నిర్మాణం వేశారు. ఒకవైపు డ్రైనేజీ పనులు చేపట్టారు. అలాగే రెండో వైపు రూ.28.50 లక్షలతో డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశామన్నారు. కార్యక్రమంలోఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జీయన్‌భాస్కర్‌రెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ అల్లి శ్రీరామ్మూర్తి, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● పులివెందులలో సీఎం బిజీ బిజీ


పులివెందులలోని శ్రీకృష్ణ ఆలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో తదితరులు


అగ్రికల్చర్, హార్టికల్చర్ కళాశాల విద్యార్థులతో ముఖ్యమంత్రి


శిల్పారామం సిబ్బందితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్


పులివెందులలోని శ్రీకృష్ణ ఆలయ గోపురం


శిల్పారామంలో ముఖ్యమంత్రి

పులివెందుల : పులివెందుల పర్యటనలో భాగంగా గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించడంతో పాటు పలు శంకుస్థాపనలు చేశారు. శ్రీకృష్ణ దేవాలయంకు చేరుకున్న ముఖ్యమంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదపండితులు ముఖ్యమంత్రికి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి శ్రీకృష్ణ దేవాలయం కమిటీ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం శిల్పారామంలో పలు ప్రారంభోత్సవాలు, గురుకుల పాఠశాలకు భూమిపూజ, అగ్రికల్చర్, హార్టికల్చర్ కళాశాలలు ప్రారంభోత్సవం, ఆదిత్యా బిర్లా యూనిట్‌ను సందర్శన, సి.వి.సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ తదితర కార్యక్రమాల్లో ఆయన బిజీ బిజీగా గడిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి ధనుంజయరెడ్డి, పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, స్థానిక పార్టీ నాయకులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

